REGD. NO. M. 3152 వెల 3 అణాలు ESTD 1930.

# జమీన్ రైతు

THE ZAMIN RYOT, NELLORE

సంపుటి — 24
సంచిక — 8
★
29—2—52
శుక్రవారం

మేనేజింగ్ ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. * నెల్లూరు * సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# మిశ్రమ మంత్రివర్గమా? గవర్నర్‌పాలనా?

## సలహాదార్లతో గవర్నర్ శ్రీప్రకాశ సన్నద్ధుడౌతాడా?

—॥—

కేవలం కాంగ్రెసు మంత్రివర్గనిర్మాణం కష్టసాధ్యమైన పనియనియు, అటు కమ్యూనిస్టులతో కలసిన ప్రకాశం వగైరాలకు ప్రభుత్వ అధికారం కనుచూపుమేరలోగూడ లేకుండ పోవటంవల్లను, ఇక గవర్నరు పరిపాలనే శరణ్యమా? అనే ప్రశ్న యీ రాష్ట్రమును బాధిస్తూన్న యీ అస్థిర రాజకీయ వాతావరణంలోంచి, ఆశాజ్యోతికై యింకా యెదురుచూస్తూనే వున్నారు ప్రజలు.

కుంభకోణంలో ముత్తయ్యచెట్టియార్ ఒక సభలో మాట్లాడుతూ కాంగ్రెసువారు బిర్రబిగిసికూర్చోవటం భావ్యంగాదనియూ, మిశ్రమ మంత్రివర్గ నిర్మాణానికి కడంగుటే శరణ్యమనియు హెచ్చరించారు.

కాంగ్రెసును ప్రతిఘటించి, గెల్చిన స్వతంత్రులలోను అత్యధిక సంఖ్యాకులు కాంగ్రెసులో చేరటమేగాక, కాంగ్రెసుతో చేతులు కలుపుటకు సన్నద్ధులు కాగలరనికూడ శ్రీ చెట్టియార్ విశదీకరించారు.

కృషికార్ లోక్‌పార్టీని రద్దుచేసుకొని, రంగాగారు కాంగ్రెసులోనికి వచ్చి, కాంగ్రెసు నాయకత్వం స్వీకరించాలని, ప్రబలుతున్న కమ్యూనిస్టు ప్రమాదాన్ని ఐకమత్యంగా ప్రతిఘటించుటకు అదొకటే సరియైనమార్గమనీ ఆంధ్ర కాంగ్రెసు వర్గాలలో బాహాటంగా చెప్పుకుంటున్నారు. దీనికి తగినవాతావరణం కల్పించుటకేనో అన్నట్లు నిన్న చిత్తూర్లో రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం మొత్తంగా రాజీనామా యిచ్చిందికూడ.

కాని కాంగ్రెసులో చేరవిషయమై రంగా గారివైఖరి అస్పష్టంగా వెల్లడయింది. గత వారాంతంలో విజయవాడలో జరిగిన కృషికార్ పార్టీ కన్వెన్షన్ తీర్మానమేమి, ఆతీర్మానాన్ని రంగాగారివైఖరిలోని హేతువాదమును, రాజకీయ విజ్ఞతను గుర్తించినందున వారుగూడ అదే ధోరణి అనుసరించనున్నట్లు తెలుస్తున్నది.

తమిళనాడు టాయిలర్సుపార్టీవారుగూడ కమ్యూనిస్టుల డెమొక్రటిక్ ఫ్రంట్ పట్ల తమ వైఖరిని పునరాలోచించుకుంటున్నట్లు చెన్నపట్నంనుండి వస్తూన్న వార్తలవల్ల తెలుస్తోన్నది.

ఇకపోతే చిరకాల కమ్యూనిస్టుల డెమొక్రటిక్ ఫ్రంటులల్లా ప్రకాశంగారి నాయకత్వాన

● కాంగ్రెసుకు పూర్తిబలం లేకపోవడం —
● ఇతరులు కాంగ్రెసులో చేరకపోవడం —
● ఈ పరిస్థితులలో మిశ్రమ మంత్రివర్గానికి అనుకూలంగా

నడిచే ప్రజాపార్టీలోని అంతేతర శాసన సభ్యులు, కమ్యూనిస్టులు, వారితోటి ప్రియా లీడులు మొత్తం అంతాకలిపి వందమందివుండ వచ్చు.

కాంగ్రెసేతరులెవ్వరూ యింతవరకు కాంగ్రెసులో దూరకపోవటం వల్లనేమి, యికముందు దూరబోరని స్పష్టమైనందువల్లనైతే నేమి, కాంగ్రెస్ కొందరిగిరాకతప్పని పరిస్థితులు యేర్పడినాయి.

ఈ పరిస్థితులలోనే తమిళ కాంగ్రెసు కార్యకర్తలు గతవారం మద్రాసులోను, ఇటు ఆంధ్ర యీ రాష్ట్ర పరిస్థితులను స్వయంగా తెలిసికొనవచ్చేనున్న కాంగ్రెసు కార్యదర్శి లాల్‌బహదూర్ శాస్త్రిగూడ అభిప్రాయంతో వీరి సూచనను అంగీకరింపచేయగలరనియు విశ్వసింపబడు తున్నది.

కాగా ప్రజాతంత్రంలో విశ్వాసంగల అన్ని పార్టీలను 'సెక్యులర్ డెమొక్రటిక్ ఫ్రంటు'లో, ఒక కనీస కార్యప్రణాళిక ప్రాతిపదికపై సంఘటితపరచి, ప్రభుత్వాధికార స్వీకరణకు మార్చి మాసాంతంలో యీ ఫ్రంటువారు కడంగగల రని ఆశింపబడుతున్నది.

## సోమశిలకు ఖోస్లాకమిటీరాక : ఆనకట్ట స్థల పరిశీలన :

ప్రాజెక్టుల విషయమై ప్లానింగ్ కమిషనువారికి సాంకేతిక సలహానొసంగు ఖోస్లా కమిటీవారు 23 తేదీ గూడూరుమీదుగా సోమశిలకు వెళ్లారు. కమిటీ చైర్మన్ ఎ. యన్. ఖోస్లాగారు, సభ్యులు మోతీరాం, జి. ఆర్. గార్గ్ గారలున్నారు. వారితోపాటు మద్రాసు ప్రభుత్వ ఛీఫ్ యింజనీర్ వెంకటాచారి, పద్మనాభ అయ్యర్, జోసెఫ్, కె. యం. గ్రైడరిచ్ ప్రభృతులు గూడూరులోదిగి అక్కడ రామచంద్రారెడ్డిగారి బృందమిచ్చిన విజ్ఞప్తిపత్రమును అందుకొని, సాయంత్రానికి కారులో సోమశిల చేరిరి. (రామచంద్రారెడ్డిగారి విజ్ఞప్తిపత్రంలోని ముఖ్య విషయాల స్థలాంతరమున చూడవగును)

సోమశిలవద్ద రైతుల తరఫున శ్రీ పినుపాటి వెంకటసుబ్బయ్యగారు, కమిటీవారికి స్వాగత మిచ్చారు.

సోమశిలవద్ద పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ "నందికొండ" ప్రాజెక్టు ఆశేకోటి వున్నదనేవిషయం. కొలదిమాసాల క్రితం, ఢిల్లీలో కృష్ణ నీటి పంపకం సందర్భంలో జరిగిన సమావేశంలో ప్రస్తావనంగా వుత్పన్నమైనదనియు, నందికొండస్కీముసాధ్యాసాధ్యాలను గురించి వదిలేందుకై నైజాం ప్రభుత్వం పరిశీలనలు పూర్తిచేసిందేగాని, మద్రాసుప్రభుత్వం దీనివిషయమై ప్రాథమిక విచారణనైనా యింతవరకు జరిపియుండ లేదన్నారు.

దానిపై ఒక పత్రికా విలేఖరి "నదీలోయకు సంబంధించిన అన్ని స్కీములను పరిశీలించకుండా, చిత్తమొచ్చిన ప్రాజెక్టు నిర్మాణము నకు తలపెట్టటం వ్యయప్రయాసమటకై తొందరపడుటలో ప్రభుత్వోద్దేశ్యం శంకింపబడుటకు కారణభూతమగునుగదా?" అనగా మీ ప్రశ్నకు మద్రాస్ ఛీఫ్ యింజనీర్ వెంకటాచారి గారే సమాధానంచెప్పుకోవాల అని ఖోస్లాగారన్నారు.

సోమశిలవద్ద అక్కడున్న శాసనసభ్యులు బి. సి. కొండయ్యగారు నందికొండస్కీమును బలపరిచారు. నందికొండ ప్రాజెక్టుక్రింద 60 లక్షల యకరాలు సాగగుననియు, కృష్ణా - పెన్నారు కన్నా దీనికయ్యేవ్యయం చాల తక్కువనియు చెంపబడుతున్నది.

ఖోస్లాకమిటీవారు సోమశిలనుంచి విజయవాడ, పులిచింతలపల్లి, యితర కార్యక్రమమంతా రద్దుపరచుకొని, హైద్రాబాద్ వెళ్లారు. అక్కడనుంచి నందికొండ ప్రాంతానికి వెళ్తారు. కమిటీవారికి మద్రాస్ నగరానికి వచ్చినప్పుడు సమయంలో యెవ్వరూ ఆక్షేపణ చెప్పలేదని తెలుస్తోన్నది.

## తుదిక్షణాన హైకమాండ్‌వైఖరిలో మార్పు

## రాకపోతే గవర్నర్‌పాలనే తథ్యం

వివరిస్తూ మద్రాసు రాజకీయ పరిస్థితులను గురించి ఆచార్య రంగాగారు గావించిన ప్రకటనలేమి, యీ విషయమై అసందిగ్ధంగానే వున్నాయి.

కాంగ్రెసులో కలవటం అనేదిలేదు. కాంగ్రెసుతో కలవటానికిమాత్రం మాకు అభ్యం[illegible] గారి వైఖరినిగురించి చెప్పాలంటే!

కాంగ్రెసేతర డెమొక్రటిక్ ఫ్రంటుకుమాత్రం నకు రాజకీయ శాసనసభ్యులలోగూడ పలువురు కార్యకర్తలు నిన్న మొన్న చిత్తూరులోను సమీక్షించుకొని మిశ్రమ మంత్రివర్గనిర్మాణమే శరణ్యంగాని, గవర్నర్ పరిపాలన అవాంఛనీయమని వారి అభిప్రాయమైనట్టు తర్కిస్తున్నా రు. అనుబట్టి మనం వూహించవచ్చు.

వచ్చే గురువారంనుండి ఢిల్లీలో జరిగే కాంగ్రెసు [illegible] సమావేశంలో పండిట్ నెహ్రూ ఈ విషయం నచ్చచెప్పుకుంటారు. అటునుంచి సర్దార్, యిటునుంచి సంజీవరెడ్డి సన్నాహాలు వస్తున్నా రనియు,

సోషలిస్టు పార్టీమాత్రం యిటు కాంగ్రెసుతోను, అటు కమ్యూనిస్టులతోనూగూడా కలవకుండ, సోషలిస్టు ప్రణాళికను బలపరచుకుంటూ, ప్రతిపక్షంలో (సోషలిస్టు పక్షంలో) వుంటారని తేలిపోయింది.

● తరువాయి 4వ పేజీలో

కోడెలు - ఎద్దులు ఏలం

16—3—1952 తేది మధ్యాహ్నం 3 గంటలకు పడుగుపాడు యస్. ఆర్. ఎ. ఫారమ్ ఆవరణంలో దుక్కి యెద్దులు - బండికి ఉపయోగపడు కోడెదూడలు విడివిడిగా ఏలం వేయబడును. ఏలంలేద తప్ప తలా పుగా ప్రత్యేకంగా విక్రయింపబడవు.

—నెల్లూరు వెంకటరెడ్డి — పడుగుపాడు.

# చిత్రజగత్

★★★ మల్హార్

## నిజమాడితే నిష్ఠూరం!

ప్రపంచ చలనచిత్ర ప్రదర్శనోత్సవంలో భారతదేశానికి సంబంధించిన చిత్రాలు నాలుగు ప్రదర్శింపబడ్డాయి. ఆవారా, అమర్ భూపాలి, బాబ్లా, పాతాళభైరవి. ఈ చిత్రాల ఎన్నిక బాగాలేదు.

నిజమాడితే నిష్ఠూరం.

'ఆవారా' ఆసేతు ప్రజానీకాన్నీ ఆకర్షించిన చిత్రమే కావచ్చు. అందులో ఉన్న 'డ్రీంసీక్వెన్స్' ఎంతో బాగుండవచ్చు. రాజకపూర్ నర్గీస్‌లు ఎంతో సహజంగా నటించి వుండొచ్చు. అయినా యీ చిత్రంలో దర్శకత్వం ఎంతో చప్పగావుంది; అర్థంలేని కుప్పిగంతులు వేసింది. దీన్ని ఇలా పంపించేయ్యాండి.

తర్వాత, అమర్ భూపాలి. శాంతారాం చేతిమీద తయారయిన మరాఠీ చిత్రం. కథలో బిగిలేదు. 'టేకింగ్'లో ప్రతిభ కనిపించదు. నడకలో పాకీలేదు. పాటలుమాత్రం చెవులకింపుగా ఎంతో హాయిగా ఉన్నాయి. ఈ చిత్రం గురించి ఇంతకంటె అనవసరం.

మరి బాబ్లా? బెంగాలీచిత్రం. 'బెంగాలి అవార్డ్'ని అందుకున్న విశిష్టత దీనికి ఉంది. హృదయాలను ఊపే సన్నివేశాలున్నాయి. ఇందులో అయినా పెరిష్ణకట్టి అంతగా ఆకట్టుకోలేక పోయింది. సగంవరకూ కథలో నడకలేదు.

మన పాతాళభైరవిని గురించి నేను కొత్త చెప్పక్కర్లేదనుకుంటా. ప్రజానీకాన్ని అమితంగా ఆకర్షించుకొని, కనకవర్షం కురిపించిన చిత్రం యిది. హిందీలోకూడా తయారవుతోంది. ఈచిత్రానికి జీవంపోసింది ఘంటసాల మ్యూజిక్. పాతాళభైరవి బాక్సాఫీస్ చిత్రం

● 7 వ పేజీలో



విజయావారి 'పెళ్లిచేసిచూడు' లో ఒక మధురతర దృశ్యం

## హెచ్. యం. రెడ్డి - సిసిలీ డీ పెళ్లి కాబోతున్నాడా?

## ఆర్టిస్టులకై అన్వేషణ

కె. ఆసిఫ్ దర్శకత్వంక్రింద తయారవుతున్న 'అనార్కలి' చిత్రంలో - 'అనార్కలి' పాత్ర నిర్వహించడానికి తగిన శక్తిసామర్థ్యాలున్న అందమైన యువతికోసం భారతదేశమంతటా ఆయన గాలిస్తున్నారు. మొగలాయి చరిత్రలో ఉన్న ఆ యువరాజు ప్రేమ, అనార్కలి విషాదప్రేమగాథ - యుగయుగాల తరవాతకూడా మరచిపోలేని కథ, కలకాలం చెదిరిపోని కావ్యం. దైరెక్టరు ఆసిఫ్ ఆ పాత్రను పోషించగలిగిన యువతికోసం అన్వేషిస్తున్నాడు. అందచందాలు, నాట్యనాధర్యం, ఉన్న 'కొత్త ఆర్టిస్టు'కోసం - కొన్ని వేలు ఖర్చుపెట్టి దేశంలోని పట్టణాలకు ప్రతినిధులను పంపి వెదికిస్తున్నారు ఆసిఫ్‌లాంటి దర్శకులు, వీరి మన తెలుగు చలనచిత్ర పరిశ్రమకి పాత్రకి తగిన వ్యక్తులే ఎన్నుకోవాలన్న ఆదర్శమే లేదు; మనవాళ్లకి ఏదీ? సహజ ప్రతిభాసామర్థ్యం ఉన్న కొత్త ఆర్టిస్టుల్ని అన్వేషించడానికి మనస్ఫూర్తిగా మనవాళ్లు ఏ కృషీ చేయాలి? తమ కళ్లయెదుట ఉన్న, తెరకు ఏదోవిధంగా పరిచయమవున్న ఆర్టిస్టులతోనే చిత్రనిర్మాణానికి పూనుకుంటున్నారు, మన పరిశ్రమలోకి కొత్తరక్తం ఎల్లా వస్తుంది? ఉత్త, కొత్త రక్తంగాదు. మంచిపుష్టి గల రక్తం?

ఈ విషయంమీద - మన నిర్మాతలు దర్శకులు - బాగా ఆలోచించాలి.

---



కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లబరచి - వెంట్రుకల పెంపకమును గట్టిపరచును - శిరోజములకు అందమును - కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనసునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

సువాసన కొనసాగుటయందు అనుమానప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసనద్రవ్యమును కొన్ని చోట్లు ఏవో పేరుమార్పులై చల్లగా నిసహో చుట్టు ప్రక్కలసెల్లు ఘుమఘుమ మనోహరవాసన వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGTS:-Anglo-Indian Drug & Chemical Co., BOMBAY.


వెలుగులోని వ్యక్తులు

## ★ కె. యం. పి. అధినేత కృపలానీ!
## ★ అపూర్వచరిత్ర సృష్టించిన విండ్సర్!
## ★ మోటర్ గేజ్ మినిస్టర్ సంతానం!

ఇటీవల మనదేశంలో జరిగిన ఎన్నికలు కలిగించిన వింతలు ఇన్నన్నిగావు. దక్షిణాదిని, సుబ్బరాయన్ కుటుంబం అంతా ఓటమిలోనైపోతే, ఉత్తరాన, భార్య గెలవటము జరిగింది.

శ్రీమతి సుచేతాకృపలానీ ఆశ్చర్యకరమైన మెజారిటీతో ఢిల్లీనుండి ఎన్నుకోబడితే, ఆచార్య కృపలానీ హీనముగా ఓడిపోయాడు.

కె. యం. పి. పార్టీ అధినేతకు ఇట్టి పరాజయం ప్రాప్తించటం కొంత విడ్డూరాన్ని కలిగించవచ్చు. కాని, పెద్దలనందరను హద్దులలోకల పుంచిన ఈ ఎన్నికల నిలిచాలను వింటూ, మనం, కృపలానీ దంపతులను గురించి కొన్నేళ్ల ఒక అమెరికన్ జర్నలిస్టు (బహుశః ట్రిబ్యూన్ పత్రికా విలేఖరి కాబోలు) అన్నమాటలను జ్ఞాపకం తెచ్చుకుంటే అంత ఆశ్చర్యపడము.

"He is a sharp Knife and She is a soft pillow" కృపలానీ పదునైన చాకులాంటివాడు, సుచేత మెత్తని దూదిదిండు వంటిది అంటూ అతడన్నమాట అక్షరాలా యదార్థం. అతడెంతటి చాకులాంటివాడు అయినా, దూది దిండును కోయలేకుంటాడా! ఎంత దెబ్బలాడినా, దూది దిండు పెద్దతప్పులు అలాగే, దిండు గెలిచింది; చాకు ఓడిపోయింది!

◆◆ ◆◆ ◆◆

బ్రిటిష్‌రాజు ఎడ్వర్డ్ చనిపోయాడు. అతని మృతకళేబరాన్ని స్మశానానికి తీసుకొనిపోతూవుంటే, వెంటవెళ్లినవారిలో "వినమ్రులై, నిశ్చలమైన నేత్రాలలో విచారం తొంగిచూస్తున్న డ్యూక్ ఆఫ్ విండ్సర్" కూడా వున్నాడు - ఇదివార్త!

ఈ వార్త కొంత విస్మయమును కలిగించటం సహజం!

సింహాసనం పతిని వివాహమాడటంకోసం అతడు సింహాసనాన్ని పరిత్యజించాడు. తనకు వారసుడుగా తమ్ముడు సింహాసనమధిష్ఠించాడు. కాని, అతడు అంతలోనే మరణించటం, అతని కుమార్తె రాణి కావటం జరిగింది.

ఇంకా చిత్రమేమంటే, తనకు వారసుడుగా తర్పిన తమ్ముని శవంవెంట తాను స్మశానా

● 7 వ పేజీలో

# నెల్లూరు నలుచెల్లెళ్లు

— విమర్శకుడు —

## శర్మ గారికి బిరుదము

[illegible]

## చోరీలు

[illegible]

## తహసిల్దార్

[illegible]

## ధాన్యం చీకట్లో రవాణా

[illegible]

## దగా నాటకం

[illegible]

# టవునులో ఘోరహత్య!

[illegible]

## అవీ - ఇవీ

[illegible]

## బియ్యం సమస్య: సభ

[illegible]

## కాంగ్రెసువాదుల సమావేశం

[illegible]

## గుమాస్తాలు కావలెను

[illegible]

IN THE COURT OF THE DISTRICT JUDGE NELLORE.

O. P. No. 9 of 1952.

In the matter of minor Vema Krishnaiah, Thurimerla - Kovur Tq.,

VEMA ADEMMA ---Petitioner

CHEEMAKURTHI VENKATASUBBIAH ---Respondent.

All to whom it is concerned.

This petition, filed by the petitioner to appoint her as gaurdian of the minor Vema Krishnaiah, is posted for notice to 12-3-52. Those that have objection may appear and contest the same.

—K. Sreenivasamurthy,
Advocate for the Petitioner.



రామమూర్తిచే స్థాపించబడిన క్రొత్త హోటల్

టపాకాఫీసుకు యెదురుగా వుండు "యమునా బిల్డింగ్స్" మిద్దెపైన

## జయలక్ష్మీవిలాస్

[ మాంసాహార భోజనశాల ]

★ ప్రతిరోజు:

పలావ్ - కుర్మా - పరోటా

★ ప్రతి ఆదివారం:

కోడి ఫలావ్

రుచికరమయిన పదార్థాలు పరిశుభ్రమయిన వంట.

ఒక్కసారి విచ్చేయండి.

—యస్. రామమూర్తి,
ప్రొప్రయిటరు.


## ఏలం ప్రకటన

16-3-1952 తేది ఆదివారం వుదయం 10 గంటలకు వరగలిగ్రామములో మాయింటివద్ద గల తాలూకు తాటిచెట్లు, ఆడవిచెట్లు షుమారు యు 500—0 ట్లు విస్తీర్ణములోనివి బహిరంగముగా ఏలము చేయబడును. పాట పెట్టదలచుకొన్నవారు రు 200/- లు డిపాజిట్టు చెల్లించి పాట పెట్టవలయును. పాట పూర్తియైనవెంటనే హెచ్చుపాటదారు పాడినపాట మొత్తములో 4-వ భాగం డబ్బును అప్పుడే చెల్లించవలయును. ఏలంషరత్తులు విస్తీర్ణము వెంబడి వారి స్థానికముగ్గా తెలుసుకొనవచ్చును, వరగలిలో మా గుమాస్తావల్ల తెల్సుకొనవచ్చును.

—వేమారెడ్డి రామారాఘవరెడ్డి,
వరగలిగ్రామం.
గూడూరు తా॥ నెల్లూరుజిల్లా. 24-2-52.

## Quotations

Quotations are invited by the undersigned upto 5---3---1952 till 3 P. M. for the supply of the following. The particulars can be had from the office.

(1) Street name boards.
(2) B. & C. Mills cloth for uniforms.

—V. Venkataramaiah,
Executive Officer,
Allur Panchayat Board.

## నెల్లూరు జి॥ కావలి డి॥ము॥ కోర్టులో

అసలు నె 364 / 1951 రు.

షేకు యిస్మాయిలు [ వురఫ్ ] బాదుషా సాహెబ్ ... —వాది.

కొల్లి దశరథరామిరెడ్డి వగైరాలు—ప్రతివాది.

పై నెంబరు సాగర్ టూరింగు టాకీసువారి తాలూకు Engine Amplifier మినహా:

Philips Projector, Three Poles Tent టూరింగుకు సంబంధించిన యితర సామానులు వగైరాలున్నవి. యీక్రింద తేదీలు చేసినవారి వలన 23-3-1952 తేది సాయంత్రం 3 గంటలకు పై కనుపరచిన మునసఫ్ కోర్టులో బహిరంగముగా వేలం వేయబడును. పాటదార్లు పాటకు ముందు రు 200/- లు డిపాజిటుకట్టి పాట పాడవలయును. పాట తెగినవెంటనే ¼ వంతు చెల్లించవలెను. మిగతా మొత్తము యీవేలం తేదినుండి 15 రోజులలోగా చెల్లించవలయును. మిగత యీవేలపు షరత్తులు - ఆఫీసులో విచారించి పాటదార్లు తెలుసుకోవచ్చును.

—సర్కారుపాట రు 4000/- లు.

—శ్రీరామగిరి రామమూర్తి,
లాయరు - కావలి.





విజయ వారి

# పెళ్లి చేసి చూడు

జి. వరలక్ష్మి - ఎన్. టి. రామారావు,
సావిత్రి—జోగారావు – దొరస్వామి – రంగారావు,
డా॥ శివరామకృష్ణయ్య – పుష్పలత – వెంకయ్య,
కుందు – బేబి గిరిజ – బాలకృష్ణ – పద్మనాభం.

డైరెక్టర్....ప్రసాద్ . . . . నిర్మాతలు...నాగిరెడ్డి & చక్రపాణి

## నెల్లూరు - - శేష్‌మహల్‌లో

| | | | |
|---|---|---|---|
| విజయవాడ | ... శ్రీ దుర్గాకళామందిరం | ఏలూరు | ... పాండురంగసినిమా |
| గుడివాడ | ... శ్రీనివాససినిమా | కాకినాడ | ... క్రౌన్‌టాకీసు |
| మచిలీపట్నం | ... మినర్వాటాకీసు | రాజమండ్రి | ... అశోక్‌మహల్ |
| గుంటూరు | ... సరస్వతిపిక్చర్‌ప్యాలెస్ | విజయనగరం | ... శ్రీ కృష్ణసినిమా |
| తెనాలి | ... రత్నాటాకీసు | బళ్ళారి | ... ప్రభాత్‌టాకీసు |

కర్నూలు ... శ్రీ బాబాటాకీసు

★ ★ ★

మార్చి 6 తేది నుండి
ఈ దిగువ కేంద్రాలలో విడుదల

| | | | |
|---|---|---|---|
| విశాఖపట్నం | .... | .... | సరస్వతి పిక్చర్ ప్యాలెస్ |
| భీమవరం | .... | ... | మారుతీటాకీసు |


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.